JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్తుల ప్రపంచం

ఫిబ్రవరి 2025

దేవునియందున్న సమస్త మేలైనవాటిని

ఆశీర్వాదములను పొందుకొని నీవు

## హృదయమును చూచుకొనుము



# ప్రధానద్వారము




**నాకు ప్రియమైన యవ్వన కుమారుడా(ర్తె)!**

**యేసు క్రీస్తు నామములో ప్రియమైన శుభములు!**

ఈ ఉజ్జీవ రోజులలో దేవుడు మిమ్మల్ని శక్తివంతముగా వినియోగించుటను చూచి దేవునిని స్తుతించుచున్నాను. ఈ ఉజ్జీవ పరుగులో పరుగెత్తుచున్న మీరు; **తీవ్రత, వేగం, కృషి వంటి మూడు విషయములను మనస్సులో ఉంచుకొనవలెను. కారణం ఉజ్జీవము ప్రారంభించబడినది; మనమే దానిని వ్యాప్తిచెయ్యవలెను. కాబట్టి, ఈ 2025వ సంవత్సరము తీవ్రత అనేదు మీ యొక్క ఉద్దేశముగా ఉండవలెను.**

కాబట్టి మీ యొక్క పూర్తి హృదయము ఉజ్జీవము వైపుగానే, ఉజ్జీవమును ఆనుకొని ఉండుట ఆవశ్యకము. అందువలన మీరు హృదయమును కాచుకొనవలెను అనేది మిక్కిలి ఆవశ్యకము. ఉజ్జీవము వైపుగా పరుగెత్తుచున్న మీరు Double carefulగా ఉండవలెను. కారణం మీ యొక్క లక్ష్యము,

**మీ హృదయమును మార్గముగా తప్పుకొనునట్లు చేసినట్లయితే... పాపముచేత మురికి చేసినట్లయితే... అపవిత్రం చేసినట్లయితే....**

దృష్టిమరలును అని సాతాను బాగా ఎరిగియున్నందువలన, మీ యొక్క హృదయమును ప్రభావితం చేసే విషయమును అగ్నియస్త్రముగా లేవనెత్తి ఉరుకును.

“అన్ని భద్రతతోను నీ హృదయమును కాచుకొను, దానివద్దనుంచి జీవపు ఊట బయలుదేరును.” దీనిని జ్ఞాని మరియు రాజు అయిన సొలొమోను వ్రాసియున్నారు. కారణం హృదయమును కాచుకొననట్లయితే, దొంగ అయిన సాతాను లోనికి ప్రవేశించి మంచి తలంపులను, మంచి అలవాట్లను, మంచి సామర్థ్యములను, మంచి పరిశుద్ధ ఆలోచనలను, బాగా పరిచర్య చేసినదానిని దొంగలించి, చెరిపివేసి, నాశనం చేసి తరువాత మీ హృదయమునుంచి బయలుదేరే జీవపు ఊటను చెరిపి దానిని అపవిత్రం చేసి, పాచిపడునట్లుచేసి, చెడు తలంపులచేత నింపుటకు ప్రయత్నించును అనే దానిని శ్రద్ధతో గమనించవలెను.

## యవ్వనస్థులారా జాగ్రత్త!!

దేవునికి ఇష్టమైన ప్రార్థన చేసి ఆయన వద్ద జ్ఞానమును పొందుకొనిన సొలొమోను రాజును సాతాను తలక్రిందులుచేసివేసెను (1 రాజులు 11:4-10). సొలొమోను రాజు యొక్క భార్యలు ఆయన హృదయమును అన్యదేవతలను వెంబడించునట్లు చేశారు. దావీదు రాజువలె సొలొమోను ప్రభువుతో ఉత్తముడిగా ఉండలేదు. ప్రభువును పూర్తిగా వెంబడించలేదు, ప్రభువు యొక్క దృష్టియందు కీడైనదానిని చేసెను (వాక్యములు 9,10).



యవ్వనస్థుడా! నీకు హెచ్చరికగాను, నీవు శ్రద్ధతో నీ హృదయమును ప్రభువు కాచుకొను అనుటకొరకే దేవుడు లేఖనములో ఈ భాగమును వ్రాసియున్నారు. కాబట్టి అన్ని జాగ్రత్తతో నీ హృదయమును కాచుకొను. కారణం నీవు ప్రభువుకు సొంతమైనవాడివి! దేవుని కృప మీతో ఉండునుగాక!!

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి.లాజరస్

# క్రీస్తు కొరకు స్థిరంగా నిలిచిన శిష్యులు!



## స్తెఫను

క్రీస్తు కొరకు, స్థిరంగా నిలిచిన శిష్యులు అనే శీర్షికలో మనము కొందరు వ్యక్తులను గురించి చూడబోవుచున్నాము. వారిలో మొదటి వ్యక్తిగా స్తెఫనును గురించి చూద్దాం. స్తెఫను భంక్తి విచారించే పరిచర్యను ఈ సులభమైన పనిని చూడ తగ్గింపుతో అంగీకరించి నెరవేర్చుచు వచ్చెను. దేవుడు ఆయనకు అనుగ్రహించిన కృపనుబట్టి పరిశుద్ధాత్మ శక్తిచేత నిండి పెద్ద అద్భుతములను సూచనలను చేయుచువచ్చెను (అప్పొ. 6:8). తన యొక్క జీవితములో దేవుని కొరకు తనను పూర్తిగా అప్పగించుకొని జీవించిన వ్యక్తి స్తెఫను.

ఇలా తన యొక్క పరిచర్యను నెరవేర్చుచున్నప్పుడు, స్తెఫను క్రీస్తుని ధైర్యముగా ప్రసంగించుటను చూసిన కొందరు ఆయనకు వ్యతిరేకముగా లేచి తర్కించారు. ఇతను ఎటువంటి కఠిణమైన మాటలను మాట్లాడని వ్యక్తిగా, సహోదరులారా, తండ్రులారా, వినండి అని శాంతముగానే దేవుని యొక్క వాక్యమును ప్రకటించారు (అపో. 7:2). ఆయన తన యొక్క జీవితమును గురించి భయపడకుండా లేఖనములో సత్యమును గురించి బోధించెను. అప్పుడు ఆయన మూర్ఖముగా, ఆయనను హత్య చేయుటకు రాళ్లను విసిరారు. అలా కనికరము లేని ఆ మనుష్యులను కూడా క్షమించారు. అంతేగాక యేసు క్రీస్తు వలే, ప్రభువా, వీరిమీద ఈ పాపమును మోపకుమని మిక్కిలి శబ్దముతో ప్రార్థించి తన ప్రాణమును వదిలారు (అపోస్తలలు. 7:60).

క్రీస్తు కొరకు తన యొక్క జీవితములో చివరి శ్వాస వరకు నిలిచి యుండిన ఒక శిష్యుడే స్తెఫను. ఇతని యొక్క మరణం, అపోస్తలుడైన పౌలు క్రీస్తునందు వచ్చుటకు పునాది రాయిగా ఉండినది. దీనిని ఎరిగియున్న మనము, మన జీవితములు క్రీస్తు కొరకు స్థిరంగా నిలిచిన శిష్యునిగా స్తెఫను వలె జీవించుటకు మనల్ని అప్పగించుకొనెదము. మన యొక్క స్నేహితులో, బంధువులో మనలను వెలివేస్తే మనకు కొన్ని మంచి విషయాలు లబించకుండా పోయినను, మనకు ఎటువంటి కష్టమైన పరిస్థితులు వచ్చినను నేను యేసు క్రీస్తుకి చెందినవాడిని అనే తలంపుతో యేసయ్యను తృణీకరించకుండ మనము స్తెఫను వలె అంతము వరకు శిష్యులుగా క్రీస్తుకొరకు నిలిచియుండెదము!



# అవమానము నుంచి ఆశీర్వాదము!!



## మీ యొక్క చిన్ననాటి ప్రాయము మరియు కుటుంబమును గురించి చెప్పండి?

నేను కన్యాకుమారి జిల్లా నెయ్యూరు అనే ప్రాంతములో ఒక క్రైస్తవ కుటుంబములో పుట్టి పెరిగాను. అక్కడ నుంచి నా యొక్క తాతాగారి యొక్క ఉద్యోగము కొరకు తిరునల్వేలికి కుటుంబముగా వలసవెళ్ళాము. దాని తరువాత నా యొక్క తండ్రి గారి యొక్క ఉద్యోగము నిమిత్తము నాకు నాలుగు ఏండ్ల వయస్సున్నప్పుడు కోవిల్పట్టికి వచ్చాము.

నేను ఒక క్రైస్తవ కుటుంబములో జన్మించియుండినను ప్రభువుకు మాకు దగ్గర సంబంధం ఏమి లేదు. చిన్న వయస్సుగా ఉన్నప్పుడు SUNDAY SCHOOL వెళ్ళలేదు అంటే అమ్మగారు కొట్టేవారు అని భయపడి దానికొరకు వెళ్ళేవాడిని. అక్కడికి వెళ్ళినట్లయితే SNACKS, JUICE దొరుకును అనే దానికొరకే వెళ్ళేవాడిని. VBS వెళ్ళినట్లయితే ఒకరోజు PICNIC తీసుకొని వెళ్ళేదరు అనే దానికొరకు తప్పకుండా వెళ్ళేవాడిని. ఇదే నా యొక్క చిన్ననాటి అనుభవములు.

## మీ యొక్క విద్యాభ్యాసమును గురించి చెప్పండి?

చదువులో ఎక్కువ Brightగా విద్యార్థి అని చెప్పుటకు సాధ్యపడదు. నేను ఒక average student మాత్రమే. Government Rules ప్రకారం అందరిని తొమ్మిదవ తరగతి వరకు పాసి చేసేస్తారు. తొమ్మిదవ తరగతి వరకు ఎలాగో నేను పాస్ అయి వచ్చేసాను. పదవ తరగతిలోనే నాలో ఒక మార్పు కనబడినది. ఒక రోజు మా నాన్నగారిని principal పిలిచి, ‘మీ యొక్క కుమారుని TC తీసుకొని వెళ్ళండి, అతని వల్ల పాఠశాలలో రిజల్ట్ డ్రాప్ అవును, మా యొక్క పాఠశాల యొక్క పేరు కూడ బాధించబడుతుంది; కాబట్టి మీరు TC తీసుకొని వెళ్ళండి’ అని చెప్పారు. నా నాన్నగారు “ఒకే ఒక్క అవకాశము ఇవ్వండి అతను విజయం సాధిస్తాడు అని మాట ఇచ్చారు” అని principalవద్ద కొంచెం పదవ తరగతిని అదే పాఠశాలలో కొనసాగనిచ్చి చదవనిచ్చారు.

ఇలా ఉండేటప్పుడే మేము కుటుంబముగా ప్రార్థన చేయుటకు ప్రారంభించాము. పదవ తరగతి పరీక్షకు

వెళ్ళుటకు ముందుగా మా పాస్టరుగారి వద్దకు వెళ్ళి ప్రార్థించి పరీక్ష వ్రాయుటకు వెళ్ళాను. పదవ తరగతిలో తక్కువ మార్కులు సాధించి పాస్ అయ్యాను. అందరు నేను పైల్ అవుతాను అని ఎదురు చూచారు. కాని యేసయ్య నాకు ఒక విజయమును అనుగ్రహించారు. మా నాన్నగారు సివిల్ ఇంజనీరుగా ఉండినందువలన నేను కూడా సివిల్ ఇంజనీరు కావాలని అనేది ఆయన యొక్క కోరికగా ఉండినది. కాని నాకు పదవ తరగతి చదివే వరకు ఎటువంటి లక్ష్యము లేదు. నేను ఇంజనీరు కావలెను లేదు వేరే ఏదైన కావలెనన్న ఒక లక్ష్యము నాకు లేదు. నా యొక్క మార్కుకు ఇంజనీరుగా చదువుటకు కుదరదు. ఏమి చేసేది అని తెలియకుండా ఉండేటప్పుడే నేను డిప్లోమా చదువవచ్చును అని చెప్పారు. నేను సాధించిన మార్కులకు డిప్లోమా కూడ చదవలేని పరిస్థితి ఉండేది.

**ప్రభువు యొక్క కృపచేత 10వ తరగతి చదువును ముగించిన తరువాత, డిప్లోమా చదువుటకు స్థలము దొరకనందువలన చింతగా ఉన్నది. దాని తరువాత చదువును కొనసాగుటకు సాధ్యపడినదా?**

నేను పాలిటెక్నిక్ చదువుటకు ఒక కళాశాలకు వెళ్ళి నాకు CS గ్రూప్ కావాలి అని అడిగాను, మా నాన్నగారు సివిల్ ఇంజనీర్ గ్రూప్ కావాలి అని చెప్పారు. అందువలన, రెండు groupలకు formవ్రాసి ఇచ్చాము. అందువలన మార్కులు తక్కువగా ఉండినందువలన అవమానపరచబడిన పరిస్థితికి త్రోసివేయబడ్డాను. 'నీకు ఈ గ్రూప్ అవసరమగుచున్నదా? నీవు బయటికి వెళ్ళి పేపరు మీద ఈ గ్రూప్ పేర్లను మొదటగా వ్రాసి చూడు' అని చెప్పి బాగా అవమానించారు. దాని తరువాత శివకాశిలో గల ఒక కళాశాలలో సివిల్ ఇంజనీరు గ్రూప్ లభించినది. మొదటగా నాకు శ్రద్ధ లేదు ఎందుకనగా నాన్న ఈ fieldలో ఉండినందువలన ఆయన కొంచెం నేర్పించి చదివేకొలది శ్రద్ధ వచ్చినది. మూడు సంవత్సరములు కళాశాల చదివాను. కాని నేను డిగ్రీ ముగించలేదు. అందరు నన్ను ఉద్యోగమునకు వెళ్ళమన్నారు. కాని నాన్నగారు BE చదవవలెను అని చెప్పినందువలన, తిరునల్వేలిలో గల ఒక కళాశాలలో చదివి ముగించాను. అక్కడ కూడా నేను అన్ని సబ్జెక్టులు పాస్ కాలేదు.

**మీ యొక్క ఈ పరిస్థితినుంచి ఎలా ఒక కీలక మలుపును చూచుటకు సాధ్యపడినది?**

ప్రభువును వెదకే కొలది నాకు జీవితములో ప్రభువు ఆశీర్వాదములను అనుగ్రహించుటకు ప్రారంభించారు. నేను డిప్లొమా ముగించిన తరువాత చిన్నారుల పరిచర్య. చిత్రపట పరిచర్యలకు ఒక అన్నగారితో వెళ్ళుటకు ప్రారంభించాను. అందులో పాటకు Action చేసేవారు. అందులో నేను నాకు తెలిసిన Action చేసి,





నాటకములలో నటించుట అనే నా యొక్క జీవితము కొంచెం కొంచెముగా మ్యూజిక్ వైపు మరలినది. నేను Pad వాయించుటకు నేర్చుకొని కొన్ని కూటములలో వాయించుటకు ప్రారంభించాను. కొన్ని ప్రాంతములలో నా అంతట నేనే శ్రద్ధగా పరిచర్య చేస్తూ వచ్చాను. ఇది నేను నా కళాశాల చదువును చదువుచున్నప్పుడు కూడ కొనసాగించాను. కాని దానికి ముందు వరకు నేను ఒక నామమాత్రము క్రైస్తవుని అనే దానివలె నేను నా యొక్క జీవితము ఉండినది. ఆలయమునకు వెళ్ళేవాడిని, బైబిల్ చదివేవాడిని, Pad చదివేవాడిని అలాగే ఉండినది తప్ప, నాకు ప్రభువు సంబంధం అనేది తక్కువగానే ఉండినది.

## సరీ... అలాగైతే ఎప్పుడు యేసయ్యకు మీకు గల సంబంధం దృఢపడినది?

కరోనా వచ్చినప్పుడే నేను నా జీవితములో మార్పు వచ్చినది. నాకు, మా నాన్నగారు, అమ్మా, తమ్ముడు అందరికి కరోనా వచ్చినది. ఎక్కడికి వెళ్ళుటకు సాధ్యపడదు; ఇంట్లోనే ఉండవలెను. అప్పుడే ఒక మరణ భయం కలిగినది. ఆ సమయములో ప్రార్థించుదాం రండి కార్యక్రమమును చూచుటను కొనసాగించుచు వచ్చాము. ఆ ప్రార్థన సమయములో "ఇన్ని రోజులుగా మీ కొరకైన విషయములను నేను చేశాను నాకొరకు నీవు ఏమి చేశావు" అని దేవుడు నాతో మాట్లాడుటకు ప్రారంభించారు.

అప్పుడే ప్రభువు వద్ద "మీకు ఇష్టము లేని జీవితము జీవించినది నిజమే; కాని ఇప్పుడు నన్ను నేను అప్పగించుకొనుచున్నాను" అని నన్ను అప్పగించి ప్రార్థించాను. పాత జీవితమును చూచి, నా సంఘ సభ్యులు నన్ను తృణీకరించారు. ఆ రోజే అదే ఆలయములో వెనుక వైపుకు వెళ్ళి మోకరిల్లి నా పాపమును ఒప్పుకొని 'నా జీవితమును మార్చుము' అని ఏడ్చి అప్పగించుకొని ప్రార్థించాను. ఎప్పుడైతే అప్పగించుకొని ప్రార్థించానో, అప్పుడు నా జీవితములో ఒక మార్పు కలిగినది.




అంతవరకు ఒక Musician గా వెనుకవైపుగా పాడే వ్యక్తిగా నేను ఉన్నాను. ప్రభువుకు నన్ను ఎప్పుడైతే అప్పగించుకొన్నానో దానికి తరువాత పాటల ఆరాధనను నిర్వహించుటకు దేవుడు ద్వారములకు తెరచారు. నా స్నేహితుల ద్వారా మా ఊరిలో గల ఒక ఆలయములో ప్రతి బుధవారము ఆరాధనను నిర్వహించుటకు దేవుడు కృపను అనుగ్రహించారు. నేటివరకు ఆ పరిచర్య కొనసాగింపబడుచున్నది. మా నాన్నగారు పరిచర్య చేయుచున్నందువలన వారితో కలిసి పరిచర్య చేయుటకు ప్రభువు నాకు కృపను అనుగ్రహించుచున్నారు.

## సూపర్... ఇప్పుడు మీ యొక్క జీవితము ఎలా ఉన్నది?

ప్రభువుకు ఇవ్వవలసిన సమయమును ఇచ్చుచున్నాను. అది మాత్రమే కాకుండా నా యొక్క సివిల్ బిజినెస్ బాగా నడుచుచున్నది. ఎప్పుడైతే పరిచర్యకు అవకాశము వచ్చుచున్నదో అప్పుడంతా పరిచర్య చేయుచున్నాను. మొదటగా దేవునికి నేను ప్రథమ స్థానము ఇచ్చే కొలది దేవుడు నన్ను హెచ్చించారు. అది మాత్రము కాకుండా గడచిన సంవత్సరములో Five Star చికెన్ అనే ఒక బిజినెస్ ప్రారంభించుటకు దేవుడు కృపను అనుగ్రహించారు.

## యవ్వనస్థులకు ఏమి చెప్పదలచుకున్నారు?

**మనకు ఏది comfort గా ఉందో, దాని నుంచి ప్రభువు మిమ్మల్ని వేరుపరచుచున్నాడు అని చెప్పినట్లయితే ప్రభువు వద్ద ప్రశ్నించకండి. ఏలయనగా ప్రభువు దేనిని చేసినను మంచికొరకే చెయ్యును, ఆయన చేసే కార్యములో ఒక ఉద్దేశము ఉన్నది, ఆయన చిత్తమును నెరవేర్చును. నేను ప్రశ్నించినట్లు ఆయన వద్ద ప్రశ్నించకుండా సమస్తములోనూ కృతజ్ఞత తెలియజెయ్యండి. మీరు ప్రభువుతో ఉండినందువలన, ప్రభువు మీతో ఉండి మిమ్మల్ని ఆశీర్వదించి మిమ్మల్ని ఆశీర్వదించును.**





# ఇది కాదు Trendu..!

## (మాట)


Hello dear Friends in Christ! ఇది క్రొత్త సంవత్సరములో ఒక క్రొత్త article ద్వారా మిమ్మల్ని కలుసుకొనుటలో చాలా సంతోషం. Article తో titleను చూసి ఇది ఏమి క్రొత్తగ ఉంది అని చూస్తున్నారా?? అవును ఫ్రెండ్స్ ఈ రోజు మనము జీవించుచున్న ప్రపంచములో ఏమి చేసినను trend కదా. అయితే క్రైస్తవ యవ్వనస్థులైనటువంటి మనము ప్రపంచముతో పై నాటకములు ఆడకుండా, లోకులతో కలిసి వారి మార్గములను నేర్చుకొని వారి వలె జీవించకుండా ఉండవలెను అని ప్రభువు కోరుచున్నాడు. "అన్యజనముల ఆచారముల నభ్యసింపకుడి" (యిర్మీయా. 10:2). దీనినే పౌలు యవ్వనస్థుడైనటువంటి తిమోతికి సూచనగా 1 తిమోతి. 4వ అధ్యాయం 12వ వాక్యములో చెప్పుచున్నాడు. **"నీ యౌవనమునుబట్టి ఎవడును నిన్ను తృణీకరింపనియ్యకుము గాని, మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను, విశ్వాసులకు మాదిరిగా ఉండుము."** ఈ వాక్యమును ఆధారముగా చేసుకొని రాబోవు నెలలలో పలు విషయములను పరిశీలించబోవుచున్నాము.

ఈ వాక్యములో పౌలు తిమోతితో ఆరు విషయములను సూచించుచున్నారు. అనగా క్రీస్తుని వెంబడించే యవ్వనస్థులైనటువంటి మనము మాటలను, ప్రవర్తనను, ప్రేమ, ఆత్మ, సీలము మరియు విశ్వాసము వంటి విషయములలో ఇతరులకు మాదిరిగా ఉండవలెను. క్రిందపడియున్న అనేక యవ్వనస్థులు మన యొక్క సాక్ష్యమును చూసి లేవవలెనే తప్ప మన నిమిత్తము తొట్రుపడి పడిపోకూడదు. ఈ నెల మొదటగా మన యొక్క మాటలో ఇతరులకు ఎలా మాదిరిగా ఉండవలెను అని తెలుసుకొనుటకు ప్రభువు మనకు సహాయము చెయ్యవలెను.

అనుకూలమైన మాటలకు power ఎక్కువ అని చెప్పెదరు. మనము మాట్లాడే ప్రతి మాటను "శుభమైన, ఇతరులను కట్టి లేపే, భక్తితో కూడిన" మాటలుగా ఉండవలెను అని ప్రభువు కోరుచున్నాడు. కాని మనము మాట్లాడే మాటలను సరైనదా లేదా, పనికిమాలినదా ఉపయోగకరమైనదా, మంచి అయినదా, కీడైనదా, శుభ్రమైనదా అపరిశుభ్రమైనదా అని నిదానించి చూడకుండా మాట్లాడుతాము. దానిని మన చుట్టుప్రక్కల వారుకూడ మాట్లాడుట వలన అది మనకు తప్పుగా తెలియడంలేదు. ఇదే Trendu అని తలంచి జాలీగా మాట్లాడేస్తాము.

చూడండి నేటి కాలములో, దుర్భాషలు publicలో మాట్లాడుట ట్రెండయ్యింది. యవ్వనస్థులు దానిని గొప్పగా తలంచుచున్నారు. కొందరు యవ్వనస్థులకు మునుపటి కాలమంతా దుర్భాషలు మాట్లాడుటకు అంతగా భయపడేవాళ్లము. అది కూడా private మాట్లాడుటకే భయపడిన కాలములు మారి ఇప్పుడు public మాట్లాడినను ఎటువంటి తప్పు లేదు అనే పరిస్థితికి వచ్చినది. అడిగితే ఇదే trend అని చెప్పుచున్నారు. ప్రియమైన యవ్వన తమ్ముడా చెల్లెలు లోకులకు కావాలంటే ఇది trendగా ఉండవచ్చును కాని పరిశుద్ధతగల దేవునిని ఆరాధించే మనకు "ఇది కాదు trendu", ఇది ప్రభువును దుఃఖపరచే విషయం. "వినువారికి కలుగునట్లు అవసరమును బట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూలవచనమే పలుకుడి గాని దుర్భాషయేదైనను మీ నోట రానియ్యకుడి" (ఎఫెసీ. 4:29) అని లేఖనము చెప్పుచున్నది.

**ప్రియమైన సహోదరులారా.! మనము మాట్లాడే ప్రతి యొక్క అనవసరమైన మాటలకు న్యాయతీర్పు రోజున లెక్క అప్పగించవలెను గుర్తుంచుకొనవలెను (మత్తయి 12ఝ;36). నిజమైన దేవుడైనటువంటి యేసు క్రీస్తుని వెంబడించే మనము, మాట్లాడే మాటల ద్వారా ఆయనకు మహిమను కలిగించవలెను అంతేగాని ఆయన నామమునకు మచ్చ కలిగించకూడదు. కాబట్టి మన యొక్క మాటలలో చాలా శ్రద్ధగా ఉండవలెను ఏలయనగా మనము మాట్లాడే ప్రతి మాట పరలోకము మాత్రమే కాకుండా సాతాను కూడ తీక్షణంగా గమనించుచున్నాడు. కాబట్టి మన యొక్క మాటలలో శ్రద్ధతో ఉండి ఇతరులకు మాదిరిగా ఉండెదము..!**



# హృదయమును చూచుకొను!





ప్రపంచంలో జన్మించిన ప్రతి ఒక్కరికి యవ్వన ప్రాయం ఒకే ఒక్క సారి మాత్రము వచ్చును. ఈ ప్రాయములో తీసుకొనే నిర్ణయములు జీవితము యొక్క విజయమును నిర్దేశించును అనవచ్చును, యవ్వన ప్రాయములో పలువురు తమ యొక్క హృదయములో తప్పుడైన నిర్ణయములను తీసుకొని మార్గము తప్పిపోవుచున్నారు. ఒక కొద్ది మంది మాత్రమే సరైన నిర్ణయములను తీసుకొని, శోధనలను ఓడించి జీవితములో విజయమును సాధించుచున్నారు. **"అట్టివాడు తన అంతర్యములో లెక్కలు చూచుకొనువాడు"** (సామెతలు. 23:7), మన నోటిచేత చెప్పుటకన్నా హృదయములో ఏమి తలంచుచున్నామో అనేది ముఖ్యం, కాబట్టి మనము హృదయము యొక్క తలంపులు జీవితమును రూపొందించును.

జీవితములో అన్ని పరిస్థితులు మీ హృదయం మోసపోకుండునట్లు మీరు జాగ్రత్తగా ఉండవలెను. నేడు అనేకులు వారి యొక్క పరిస్థితికి కారణం చూపించి తప్పుడైన నిర్ణయములను తీసుకొని తప్పుడైన మార్గములో వెళ్ళుచున్నారు. యెరూషలేమునుంచి బబులోనుకు వెళ్ళిన దానియేలు యొక్క జీవితములో పరిస్థితులు వ్యతిరేకముగానే ఉండినది. బానిసగా కొనిపోబడిన దానియేలుకు ఆయనకు





తోడుగా ఉన్నవారికి రాజు యొక్క భోజనం అనేది ఎంత పెద్ద మంచిదిగాను ఆశీర్వాదకరముగాను ఉండియుండవచ్చును. కాని ఇటువంటి పరిస్థితిలో దానియేలు తనయొక్క హృదయములో సరైన నిర్ణయమును తీసుకొన్నారు. "రాజు భుజించు భోజనమును పానముచేయు ద్రాక్షారసమును పుచ్చుకొని తన్ను అపవిత్ర పరచుకొనకూడదని దానియేలు ఉద్దేశించి, తాను అపవిత్రుడు కాకుండునట్లు వాటిని పుచ్చుకొనకుండ సెలవిమ్మని నపుంసకుల యధిపతిని వేడుకొనగా" (దానియేలు. 1:8). పాపము చేసే పరిస్థితి వచ్చినప్పుడు కూడా దానియేలు తన యొక్క హృదయమును కాపాడుకొని సరైన నిర్ణయమును తీసుకొని దేవునికి ఇష్టమైన ప్రవర్తన కలిగియుండెను.

దేవునికి ఇష్టములేని ఒక కార్యము ఎంత పెద్ద మంచిగా అనిపించినను, దానిని వద్దు అని పక్కన పెట్టే ధృఢమైన నిర్ణయమును హృదయములో తీసుకొనవలెను. నేడు అనేక దేవుని యొక్క పిల్లలు ప్రపంచములో ఉండే యవ్వనస్థుల వలె సులభముగా ప్రేమలో పడి పోవుట లేదా అందులో పడుటకు ప్రేరేపించుటకు అలవాటయిపోయినది. కాబట్టి మీరు ప్రపంచములో ప్రపంచముచేత అపవిత్రపరచబడకుండా మీ హృదయమును కాపాడుకొనండి. **"నీ యౌవనమునుబట్టి ఎవడును నిన్ను తృణీకరింపనియ్యకుము గాని, మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను, విశ్వాసులకు మాదిరిగా ఉండుము."** (I తిమోతి. 4:12) అని లేఖనము స్పష్టముగా చెప్పుచున్నది.

ఇశ్రాయేలు ప్రజలను కాపాడుటకును, న్యాయము విచారించుటకును దేవుని ద్వారా ఎన్నుకొనబడిన సమ్సోను తన హృదయమును కాపాడుకొనుటకు ఇష్టములేనివాడై ఆయనకు ఉంచబడిన శోధనలలో పడిపోయి, ఫిలిష్తీయులచేత చెరపట్టబడి, దేవుడు ఆయన మీద ఉంచిన ప్రణాళికను దర్శనమును కోల్పోయాడు. మీమీద ప్రభువు పెద్ద ప్రణాళికను ఉద్దేశమును కలిగియున్నారు. ఇది నెరవేర్చవలెనంటే ప్రభువు మీ హృదయమును కాపాడుకొనవలెను.

**"ప్రపంచములో కలిగే ఇటువంటి శోధనలనుంచి నా హృదయమును ఎలా కాపాడుకొనుట" అని తాను చెప్పుచున్నారు...? "మనుష్యులకు కలుగు శోధనతప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు."** (I కొరింథీ. 10:13). అందరు మనుష్యులకు యవ్వన ప్రాయములో తమ యొక్క హృదయములో ఇటువంటి శోధనలు ఖచ్చితంగా కలుగును.

దీనినుంచి విడుదలపొందుకొనుటకు ఒకటే మార్గము ప్రతిరోజు మీ హృదయము దేవునితో చేర్చబడవలెను. దానియేలు బబులోను దేశములో ఉండినను ఆయన యొక్క హృదయము దేవునితో చేర్చబడి ఉండినందువలన, ఆయనను పూర్తిగా ఎన్ని పాప శోధనలు వచ్చినను దేవుడు ఆయనను తప్పించెను. మీరు ప్రపంచములో ఉండే యవ్వనస్థులవలె ఆలోచించుటకో, ఆచరించుటకో స్థానమివ్వకూడదు, "అన్నిటికంటే ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము" (సామెతలు. 4:23) అనే దేవుని వాక్యముచొప్పున మీరు హృదయమును దేవునివద్ద అప్పగించుకొనునప్పుడు ఆయన మీరు ప్రపంచముచేత అపవిత్రపరచబడకుండా కాపాడుటకు శక్తిగల దేవునిగాఉన్నారు.



నాకు ప్రియమైన యవ్వనస్థుడా, **"నీ హృదయములోనుండి వ్యాకులమును తొలగించుకొనుము, నీ దేహమును చెరుపుదాని తొలగించుకొనుము." (ప్రసంగి 11:10)**, ఈ యవ్వనప్రాయములో మీ హృదయము యొక్క ఆలోచనలు చక్కగా లేనట్లయితే మీరు జీవితమును మీరు నశింపజేసుకొనువారిగా ఉండెదరు. కాబట్టి ఎటువంటి పరిస్థితిలోను మీ హృదయము దేవుని మార్గమును వదిలి తప్పిపోకుండా కాచుకొనియుండుడి...!



# విస్తరింపజేయు దేవుడు!!

నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదింతును నిశ్చయముగా నిన్ను విస్తరింతును (హెబ్రీయులకు 6:14).

నా కుమారుడా(రై) "నేను నిన్ను ఆశీర్వదించి విస్తరింపజేయుదును" అని మిమ్మల్ని చూసి ప్రభువు చెప్పుచున్నారు.

**దేవుడు ఆదాము, హవ్వలను సృజించి, "ఎట్లనగా మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను" (ఆదికాండము 1:28).**

జలప్రలయము తరువాత దేవుడు నోవహును, ఆయన కుమారులను ఆశీర్వదించి; మీరు ఫలించి విస్తరించి, భూమిని నింపుడి అన్నారు. (ఆదికాండము 9:1)

"సారెపతు విధవ ఇంటిలో క్షామకాలము ముగియు వరకు పిండి నూనె అయిపోలేదు" (1 రాజులు. 17:16).

ఒక ప్రవక్త యొక్క భార్య, అప్పులవారు వచ్చి పిల్లలను తీసుకొనిపోవుటకు అడుగుచున్నారు అని కలతతో నిలబడినప్పుడు, ఎలీషా, నీవద్ద ఏమి ఉన్నది? అని అడిగారు. దానికి ఆయన ఒక నూనెకుండ తప్ప, వేరే ఏమి నావద్ద లేదు అని చెప్పింది. అప్పుడు ప్రభువు దానిని విస్తరింపజేసి అద్భుతము చేసెను. (2 రాజులు. 4:1).

5 రొట్టెలు 2 చేపలను ఆశీర్వదించి పెంపొందించినందువలన వచ్చియున్న 5000 మంధి పురుషులు భుజించారు., (మత్తయి. 14:17).

## దేవుడు మనకు ఏమేమి ఆశీర్వాదములను విస్తరింపజేసియున్నారు?

### సంతానమును విస్తరింపజేయు దేవుడు

"నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రములవలెను సముద్రతీరమందలి యిసుకవలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింపజేసెదను" (ఆదికాండము 22:17) అని ప్రభువు అబ్రాహాముకు వాగ్దానము ఇచ్చినట్లుగానే ఆ సంతతి విస్తరించియున్నట్లు ద్వితీయోపదేశము 1:10లో చూచుచున్నాము. ఆదికాండము 26:24లో చదివేటప్పుడు, ఇస్సాకుకు ప్రభువు దర్శనములో, "నీ సంతానమును విస్తరింపజేసెదను" అని చెప్పుచున్నారు. అబ్రాహాముకు వాగ్దానము యిచ్చిన దేవుడు ఇస్సాకుకు నీ సంతానమును విస్తరింపజేసెదను అనే విషయమును చెప్పుచున్నారు.

అదే దేవుడు హన్నా యొక్క సంతతిని విస్తరింపజేసారు. ఇదే విధంగా మీరు కూడ మీ సంతతిని ఆశీర్వాదముకొరకు వేడుకొనునప్పుడు దేవుడు ఖచ్చితంగా దానిని విస్తరింపజేయును. మీ యొక్క సంతతి ఆశీర్వదించబడవలెను అనేదే ప్రభువుకు ఇష్టం. అబ్రాహాముకు వాగ్దానము అనుగ్రహించి నెరవేర్చిన దేవుడు మీ జీవితములోను నెరవేర్చును.

## నీ చేతిపనిని విస్తరింపజేసే దేవుడు

“నీవు అతనికిని అతని యింటి వారికిని అతనికి కలిగిన సమస్తమునకును చుట్టు కంచె వేసితివి గదా? నీవు అతని చేతిపనిని దీవించుచుండుట చేత అతని ఆస్తి దేశములో బహుగా విస్తరించియున్నది.” (యోబు 1:10) సాతాను యోబును గురించి సాక్ష్యము చెప్పుచున్నాడు. యోబును అతని కుటుంబమును ప్రభువు కంచె వేసి కాపాడుచూ వచ్చారు. ‘నేను నా యొక్క కుటుంబము యేసయ్యకు సొంతం’ అని మీరు ప్రతిరోజు ప్రార్థించునప్పుడు మీ యొక్క కుటుంబము మీద దేవుని భద్రత కలుగును.



“ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును; అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండుకొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు” (లూకా 6:38). మీరు ఇతరులకు ఇచ్చేటప్పుడు మీ ఒడి నిండుకొనునట్లు దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించును. ఇచ్చేవారిని దేవుడు ఆశీర్వదించి విస్తరింపజేయును. ఔదార్యంగా దేవునికి ఇవ్వవలెను, బీదలకు ఇవ్వవలెను. అలా ఇచ్చేవారినే దేవుడు విస్తరింపజేయును.

### ఉత్తమమైన కార్యము చేసేవారిని దేవుడు ఎలా ఆశీర్వదించును?

ఉత్తమమైన ప్రతికార్యము చేయుటలో విస్తరింపబడవలెను (2 కొరింథీ. 9:8) అని లేఖనము చెప్పుచున్నది. తబితా అనే శిష్యురాలు తాను నివసించుచుండిన ప్రాంతములో ఉండిన వితంతువులకు మరియు పేదలకు ఔదార్యముగా సహాయము చేయుచుండెను. కాని అకస్మాత్తుగా ఒక రోజు మరణించెను. ఆమెను ఎవరును సమాధి చేయుటకు ఇష్టపడలేదు (అపో. 9:36), ఏలయనగా ఆమె అంత ధర్మకార్యములను చేసియుండెను. మరణించిన వ్యక్తికొరకు ప్రార్థన చేయుటకు పేతురుని తీసుకొని వచ్చారు. ప్రభువు ఆమెను సజీవురాలిగా లేపును అనే ఒక విశ్వాసము వారిలో ఉండియుండవచ్చును. అక్కడుండిన మహిళలు పేతురు వద్ద ఈమె సజీవురాలిగా ఉండినందువలన మాకు ఇంకా సహాయము చేయును అని చెప్పారు. ఈమె సజీవురాలిగా ఉంటే మాకు మంచి చేయును అని ఆమె యొక్క ఆయుషు రోజులను ప్రభువు విస్తరింపజేశారు.

ప్రభువు మరియొక్క ప్రార్థనను విని ఎందుకు ఇంత గొప్ప అద్భుతము చేసెను? ఆమె ద్వారా అనేకులు లబ్దిపొందారు. కాబట్టి ప్రభువు అద్భుతము చేసారు. మీ యొక్క ఆయుషు రోజులు విస్తరింపబడవలెనంటే మీరు ఇతరులకు సహాయకరమైన జీవితమును జీవించవలెను.

## సంఘములను విస్తరింపజేయు దేవుడు

పెంతకోస్తు రోజులో పరిశుద్ధాత్ముడు మ్మరింపబడినప్పుడు ఒక రోజులో 3000 మంది రక్షించబడ్డారు. 120 మందితో ప్రారంభించబడిన సంఘము సాయంకాలాన్నికి 3120 మందిగా విస్తరించబడియున్నది. అపోస్తలలు 4:4లో యెరూషలేములో 5000 మంది రక్షించబడి సంఘములో చేర్చబడ్డారు. విస్తారమైన స్త్రీలు పురుషులు విశ్వాసములో ఎదిగారు (అపో. 5:14) అనేదానిని చదువుచున్నాము. 3వ రోజులు లెక్కకు మించిన సంఘములో చేరి సంఘము విస్తరించి. విశ్వాసుల గుంపులు గుంపులుగా సంఘములో చేరి, శిష్యుల యొక్క సంఖ్య మిక్కిలి ఎక్కువగా విస్తరించబడినది. 2వ అధ్యాయములో ప్రారంభించబడిన సంఘము, 4వ అధ్యాయములో వచ్చేసరికి అభివృద్ధి చెంది విస్తరించబడినది.


**ప్రియమైన యవ్వనస్థులారా! మీరు సమస్త విషయములోను ఫలించి అభివృద్ధి పరచబడవలెను అని ప్రభువు కోరుచున్నాడు. కాని అందుకు దేవుడు ఎదురుచూచే విషయములు మీ వద్ద కనబడవలెను. ఆయన ఎదురుచూచే విషయములను మీరు చేసేటప్పుడు మీరు చదువులోను, ఉద్యోగములోను, కుటుంబములోను మిమ్మల్నీ ఆశీర్వదించి విస్తరింపజేయును!!**



# ప్రతి నిమిషము మనదే!

ప్రియమైన యవ్వన సాధకులకు, నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు!
కాలములు మనకు ఇవ్వబడిన సమయములు అతి త్వరగా పరుగెత్తుచున్నది. కాని పెద్దమొత్తములో
కాలములను సమయములను తమ యొక్క ఆదీనము చేసుకొని విజయము పొందుకొనుచున్నారు. కాని
కొందరు సమయమును వృద్ధా చేసుకొని ఓటమిని మాత్రము చూచుచున్నారు. నేను సమయమును చక్కగా
వినియోగించుకొనకుండా వృధ్ధా చేసుకొని ఓటమిని మాత్రమే చూచుచున్నారు. నేను సమయము చక్కగా
వినియోగించుకొనకుండా వృధ్ధాచేసుకొనుచున్నాను అని చింతించేవారిగా ఉండినట్లయితే
ఈ భాగము మీ కొరకే...

**Todd Graves 1972లో అమెరికాలో జన్మించారు. జార్జియా విశ్వవిద్యాలయంలో పట్టాను పుచ్చుకున్నారు. ఆయన యూనివర్సిటీలో చదివేటప్పుడు సొంతముగా హోటలు తెరవవలెను అనే కోరిక ఆయనకు కలిగినది. ఈ కోరికను నెరవేర్చుకొనుటకు Gravesవద్ద తగినంత ధనము లేదు. కాబట్టి ధనమును సంపాదించుటకు ఒక నూనె శుభ్రపరచే కర్మాగారమునందు వారమునకు 90 గంటల సేపు అహర్నిశలు కఠిణముగా శ్రమించారు. కాని అందులో వచ్చిన ఆదాయము ఆయనకు తగినంతగా లేదు. ఇంకా ధనము అవసరమైనందువలన అలాస్కాకు వెళ్ళి ఒక రోజుకి 20 గంటలసేపు కఠిణముగా శ్రమించే కఠిణమైన పరిస్థితిలో సాలమన్ జాలరి వృత్తిలో పాల్గొన్నారు.**




ఇంకా తన యొక్క స్నేహితులు మరియు బందువులు సహకారముతో తన స్వంత ధనముతో, తన యొక్క కలల హోటళును Raising Cane's అనే పేరులో ప్రారంభించారు. హోటళులో పనిచేసిన అనుభవం లేనందువలన వారములో ఏడు రోజులు కఠోరంగా శ్రమించారు. ఆయన యొక్క కఠోరశ్రమ కారణముచేత రైసింగ్ కేన్స్ చికెన్ ఫిఫ్పింగర్స్ అనే సంస్థ ప్రస్తుతం 3.7 బిలియన్ డాలర్ విలువగల, ఎదుగుతున్న సంస్థగా మార్చబడియున్నది. ఈ Special Fast Food Chicken Fingers ఈయన కఠోర శ్రమ కారణముచేత 40కన్న ఎక్కువైన స్థలములలో 800 శాఖలను కలిగియున్నది. తన యొక్క సంస్థను ప్రారంభించుటకు ముందు కష్టపడాకుండా టాడ్ గ్రేవ్స్ ఆత్మవిశ్వాసాన్ని మాత్రం కోల్పోలేదు. చిన్న వయస్సులో 20 గంటల సేపు ఉద్యోగము చేసి సొంత హోటళును తెరచుట కొరకు కఠిణముగా శ్రమించి, నేడు అమెరికా యొక్క బిలియనర్ల పట్టికలో ఇతను కూడ ఒకరుగా ఉన్నారు.













దీనిని చదివే స్నేహితుల్లారా! మనలో అనేకులు నాకు తగినంత సమయము లేదు, అందువలన నేను ఏది చేయుటకు సాధ్యపడలేదు అని సమయమును తక్కువచేసి మాట్లాడుతున్నాం. కొంచెం గమనించి చూడండి మనమే సమయమును వృద్థా చేయుచున్నాము. Todd Graves వలె ప్రతి యొక్క నిమిషమును వినియోగించినట్లయితే కాలములు మన యొక్క పేరును గర్వంగా చెప్పును.

యేసు విడిపించుచున్నాడు

JESUS REDEEMS MINISTRIES

## ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

**చిత్తూరులో**
D.No. 2-1016, Ist Floor,
Kamlambal Street,
Readspet,
Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
**Ph: 94877 34603.**

**హైదరాబాద్ లో**
No. 6-3-1090/C/4,
Rajbhavan Road,
Somajiguda,
Hyderabad - 500 082.
**Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020**

**తిరుపతి లో**
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
**Ph: 94889 38305**


**సికింద్రాబాదులో**
2nd Floor, Kiran Arcade,
100, S. D. Road,
Opp: Minarva Complex,
Secunderabad - 500 003,
Telangana State.
9177835305

**Timing: 9:00 A.M. to 7:00 P.M.**

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.



మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు,
**సహో. మోహన్ సి లాజరస్**



# ఉజ్జీవపు విత్తనములు!

అంత్యకాల ఉజ్జీవ రోజులలో జీవించుచున్న ప్రియమైన స్నేహితుల్లారా! మన ప్రభువు ఉజ్జీవమును దేశములో తీవ్రముగా వ్యాపింపజేయుచుండుటను మన కన్నులారా చూచుచున్నాము, చెవిలో వినుచున్నాము. మనము చూచె ఈ మహత్తైన ఉజ్జీవము కొరకు అనేక దైవజనులు త్యాగముతో అప్పగించుకొని విత్తనముగా విత్తబడియున్నారు. ఉజ్జీవమును ప్రకటించే ఈ రోజులలో మిమ్మల్ని ప్రోత్సహించుటకు ఉజ్జీవమునకు విత్తనములుగా మారినవారిని గురించి ప్రతి నెల ఈ శీర్షికలో చూచెదము.

ఇంగ్లాండు దేశములో కార్న్వెల్ అనే స్థలములో 1781వ సంవత్సరము అష్ట ఐశ్వర్యాలతో వ్యాపారస్తుని కుమారునిగా జన్మించిన హెన్రీ మార్టిన్, సమస్త వసతులతో జీవించుచుండెను. ఇతను కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయములో చదివి గణితములో ప్రథమ విద్యార్థిగా విజయము సాధించారు. యవ్వన ప్రాయములో దేవుని వెదకకుండా జీవించిన ఇతను, తన యొక్క తండ్రిగారి మరణము తరువాత ప్రభువుని వెదకుటకు ప్రారంభించారు. ఇతని యొక్క సహోదరి యొక్క ప్రార్థన, బోధకుని యొక్క సలహాలు, డేవిడ్ బ్రియనార్డ్ గారు వ్రాసిన పుస్తకము ఇతనిని ప్రభువు వద్ద పూర్ణముగా అప్పగించుకొనునట్లు చేసినది. ఆత్మీయ జీవితములో ఎదుగుచుండిన మార్టినుకు, డేవిడ్ బ్రియనార్డ్. విలియం కేరీ వంటి మిషనరీల యొక్క జీవిత చరిత్ర ఒక పెద్ద తాకుదలన ఏర్పరచినది, నేను కూడ ఒక మిషనరిగా వెళ్ళవలెను అనే కోరిక కలిగెను. అందుకొరకు ప్రతిరోజు పలు గంటల సేపు ప్రార్థనలోను, ధ్యానములో తనను సిద్ధపరచుకొని, ఈ ప్రపంచమును ద్వేషించి దేవునిని మాత్రము మహిమపరచవలెను అని నిర్ణయించుకున్నారు.

ఆయన వివాహము చేసుకొనుటకు ఇష్టపడిన లిడియా అనే అమ్మాయి మిషనరీగా మారుటకు ఇష్టపడలేదు




అనేదానిని తెలిసిన తరువాత వివాహమును వదిలి వేసి దేవుని ఆహ్వానమునకు లోబడి బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీలో 1805వ సంవత్సరం ఆంగ్లికన్ బోదకునిగా పట్టా పుచ్చుకొన్నారు. తన యొక్క 24వ వయస్సులో 9 నెలలు పడవ ప్రయాణమునకు తరువాత మిషనరీగా ఇండియాలో గల కలకత్తాకు వచ్చి డేవిడ్ బ్రియనార్డుతో బసచేసి పరిచర్య చేశారు.

కొన్ని నెలల తరువాత ఒక రోజు మార్టిన్ తోటలో ఉండేటప్పుడు, ఒక పెద్ద గుంపు ఒక బండిని ఈడ్చుకొని వచ్చుటను, ఆ బండి చక్రమునకు క్రింది భాగములో ఒక చిన్నవాడు క్రిందపడి నలిగియుండుటను, భర్త మరణించిన వెంటనే భార్యను కూడ ప్రాణాలతో కాల్చబడుటను మార్టిన్ చూచి ప్రాణాలతో కాల్చబడుట మార్టిన్ చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. వీరి యొక్క మూడనమ్మకాని ఎలా మార్చాలి అని విలియం కేరితో అడిగినవెంటనే, ఆయన "ప్రభువు యొక్క వాక్యములు మాత్రమే విడిపించును" అని చెప్పారు. వెంటనే బెంగాళ్, సంస్కృతం, పారసీకం, హిందుస్థాన్, అరేబియా భాషలను నేర్చుకొనుటకు ప్రారంభించారు. పాట్నా అనే స్థలములో ఉదయ సమయముల యందు బోధకునిగాను, సాయంకాల సమయములో హిందుస్తానీ, పారశీకం, అరేబియా భాషలలో లేఖనమును తర్జుమా చేయుటకును ప్రారంభించారు. దానితో పాటు ఇండియన్లు లేఖనమును చదువుటకు పాఠశాలలు ఏర్పా టు చేసి వ్రాయుటకు చదువుటకు నేర్పించారు. అక్కడ నుంచి 60 మిలియన్ ఇండియా ప్రజలకు ఈ సువార్త అందించబడవలెను అనే భారముతో రాత్రి సమయములలో క్రొత్త నిబంధనను తర్జుమా చేశారు (ఒక అధ్యాయమును తర్జుమా చేయుటకు 10 గంటల సమయము పట్టినది). దీనాపురిలో 5 పాఠశాలలను ఏర్పాటుచేశారు. దీని ద్వారా అనేక పేద పిల్లలు విద్యనభ్యసించారు.

తన యొక్క కఠోర శ్రమచేత క్రొత్త నిబంధన హిందీ భాషలో విడుదలయైనది. ఇండియన్లు మాత్రమే కాకుండా, అరేబియన్లు, పారశీకులు, సిరియన్లు, చైనీయులు, ఆఫ్రికా దేశము యొక్క పెద్ద మొత్తమువారు మరియు తునుక్కి ప్రజలకు సువార్తను ప్రకటించుటకు 18 నెలలలో నేర్చుకొని, అరేబియా పారశీక భాషలలో కొత్త నిబంధనను తర్జుమాచేశారు. పలు సాధువులు, మొహమ్మదీయులు మధ్యలోను పరిచర్యను చేసి అనేకులు సేవకులుగా మారుటకు మార్గమునేర్పాటు చేశారు.

మార్టిన్ యొక్క కఠోర శ్రమ ఇండియా యొక్క ధుమ్ము వలన ఆయన యొక్క ఊపిరితిత్తులను బాధించుటతోపాటు, ఉష్ణోగ్రత కూడ ఆయనకు సరిపడకుండా, ఆయన యొక్క శరీరము ఎక్కువగా బలహీనపడినందువలన, ఆయనను స్వంత దేశమునకు వెళ్ళుటకు వైద్యులు సూచించారు. కాని ఆయన పారశీక దేశము వెళ్ళుటకు నిర్ణయించుకున్నారు. అక్కడ ఎక్కువగా ఉష్ణోగ్రత ఉండుట వలన మీరు జీవించుటకు సాధ్యపడదు అని చెప్పినప్పుడు కూడ వినకుండా, 'దేవుని కొరకు గొప్ప విషయమును చేయుటే తన యొక్క ఉద్దేశము' అని చెప్పి, పర్షియా యొక్క బూషిర్ అనే స్థలమునకు వెళ్ళారు. అక్కడ అగ్నిగుండముగా మండే ఆ ఉష్ణోగ్రత మధ్యలో ఆయనకు ఎక్కువ ఆపద కలిగించినందువలన, సిరాజ్ అనే కొండ ప్రాంత నగరమునకు వెళ్ళి తన యొక్క పనిని ప్రారంభించారు. తన యొక్క కఠోర శ్రమచేత 9 నెలలలో పారశీక భాషలో ఒక చక్కని క్రొత్త నిబంధనను విడుదల చేశారు.

దీనిని చదువుచున్న ప్రియమైన యవ్వనస్థులారా! దర్శన వీరులు దీర్ఘకాలము జీవించకుండ ఉండవచ్చును; కాని వారు నెరవేర్చి ముగించిన పని ఇంకా, ప్రజలను యేసయ్యా వైపు త్రిప్పుచున్నది. హెన్రీ మార్టిన్ తర్జుమా చేసిన లేఖనము నాడు ఒక పెద్ద వాక్య ఉజ్జీవమును కలిగించినది అంతేగాక నేడు అనేకులకు ఒక గదిలో వాక్యమును ప్రకటించేదిగా ఉన్నది. విలాసవంతమైన జీవితమును వదిలి దేవుని పనిని చెయ్యుటకు తనను అప్పగించుకొనిన హెన్రీ మార్టిను వలె దేవుని యొక్క సువార్త పనిని చెయ్యుటకు క్రీస్తు యొక్క ప్రేమ నిన్ను ప్రేరేపించుటలేదా? నేడు ప్రభువు యొక్క ఆహ్వానము నీ వైపుగా వచ్చుచున్నది. ఉజ్జీవమును వ్యాపింపజేయు పనిని ప్రభువు చూపించే స్థలములో చెయ్యుటకు నీవు సిద్ధమా?





# దావీదు
## శరిరేచ్చను ప్రేరేపించే హృదయం

ప్రభువు దావీదు రాజును ఆశీర్వదించి ఆయనకు సమస్త విషయములో జయముననుగ్రహించెను. ప్రభువు యొక్క సహాయముతో, దావీదు సైన్యం వారి యొక్క శత్రువులను జయించింది. అయితే ఒకరోజు యుద్ధమునకు వెళ్లకుండా అంతఃపురంలో ఉండినప్పుడు, బత్షెబ అనే అందమైన స్త్రీ స్నానము చేయుటను చూసిన వెంటనే, ఆమెను పొందవలెనన్న కోరికను సాతాను దావీదు యొక్క హృదయములో ప్రేరేపించెను. ఆమెను వివాహము చేసుకొనుటకు ఇష్టపడి, ఆమె యొక్క భర్తయైన ఊరియాను ప్రణాళిక బద్ధంగా చంపాడు. బత్షెబను తన యొక్క ఇంటికి పిలిపించుకొని, ఆమెను పరిగ్రహించెను (2 సమూ. 11వ అధ్యాయము).

దావీదు పాపములో పడినప్పుడు అతని ద్వారా దేవునిని దర్శించుటకు సాధ్యపడలేదు (2 సమూయేలు. 12:1-13). దేవుడు తన యొక్క ప్రవక్త ద్వారా దావీదుకు గ్రహింపజేసినప్పుడు, పాపమును గ్రహించి, శుభ్రమైన హృదయమును నాలో సృజించుము, స్థిరమైన ఆత్మను నా హృదయములో రూపొందించుము అని ప్రార్థించెను.



# ఇస్కరియోతు యూదా
## ధనాపేక్షను ప్రేరేపించిన హృదయం

ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా ఆహ్వానించబడిన ఒక శిష్యుడు. యేసయ్యతో కూడ మూడున్నర సంవత్సరములు దేవుని రాజ్య పనిని చేసినవాడు. డబ్బు సంచిని తన చేతులలో ఉంచుకొనినందువలన (లూకా 12:4-5) కాబట్టి 30 వెండి నాణెములకొరకు యేసయ్యను చూపించిన వ్యక్తిగా ఆయన హృదయమును సాతాను ప్రేరేపించెను. యేసయ్య ఆయన శిష్యులైనటువంటి ఐక్యతనుంచి వెనుకబాటుతనంతో వెనుతిరిగి శిక్షకు గురయ్యాడు.

సాతాను అయినవాడు ప్రేరేపించబడిన హృదయము కలిగినవాడు అనే నిందకు లోనయినవాడు. దేవుని పనిని చెయ్యవలసినవాడు తన యొక్క హృదయము యొక్క తలంపులను సరిగ్గా గమనించు కొనకుండా ఉరివేసుకొని మరణించాడు. (మత్తయి. 27:5).



# సొలొమోను
## జారిపోయిన హృదయము

సొలొమోను దేవుని కొరకు మహిమకరమైన దేవాలయమును నిర్మించెను. దానిని దేవుడు కూడ అంగీకరించెను. తన కళ్ళు, హృదయము ఎన్నటెన్నటికి ఆ ఆలయములో నుండును అని దేవుడు సొలొమోనుకు చెప్పారు. అదే సమయము, తన యొక్క ఆజ్ఞలకు చెవియొగ్గకుండా వెనుతిరిగి వెళ్ళినట్లయితే అదే ఆలయమును తమ యొక్క సన్నిధిని వదిలి త్రోసివేయునట్లును దేవుడు చెప్పారు. అలా ఉండికూడా, దేవుని యొక్క ఆజ్ఞకు వ్యతిరేకముగా అనేక అన్య స్త్రీలతో సంబంధములు ఉంచుకొని, ఆ స్త్రీలు ఆయన యొక్క హృదయమును దేవునిని వదిలి దూరమగునట్లు చేశారు (1 రాజులు. 11:3).

దేవుని కొరకు మహిమకరమైనదొక ఆలయమును నిర్మించిన సొలొమోను, ఇప్పుడు అన్య దేవతల కొరకు పీఠములను నిర్మించారు. దేవుని ఇవ్వవలసిన స్థానమును ఇతర కార్యములకు ఇచ్చేటప్పుడు, అవి దేవునిని వదిలి మనలను విభజించివేయుచున్నది. అవే మనకు దేవునికి మధ్యలో ఒక విగ్రహముగా మారి, దేవునికి మార్గములను వదిలి మనల్ని వేరుచేయుచున్నది.



# నెబుకద్నెజరు
## గర్వహృదయం

మహోన్నతుడు మనుష్యుల యొక్క రాజ్యములో పరిపాలించి, తనకు చిత్తమైనవానికి దానిని ఇచ్చుచున్నాడు అనే దానిని రాజైనటువంటి నెబుకద్నెజరు ఎరిగియుండికూడ, మిక్కిలి గర్వముతో "ఇది నా యొక్క శక్తి పరాక్రమముచేత, నా మహిమ ప్రస్థాపనకొరకు, రాజ్యమునకు అంతఃపురంగా నేను నిర్మించిన మహా బబులోను కదా" అని పలికెను. ఇలా అతను చెప్పినవెంటనే ప్రభువు యొక్క న్యాయతీర్పు అతని మీద వచ్చి అతడు మృగమువంటివాడాయెను. ఒక వేళ నేడు కూడ కొందరు ఆ రాజువలె తమ పరిపాలనను గురించి గర్వపడవచ్చును. దేశములో కలిగియున్న సర్వసంపదలు తమ యొక్క బలము అని ప్రచారము చేసుకొనవచ్చును. గర్వమైనవాటిని మాట్లాడుకొనవచ్చును. కాని, మహోన్నతములో నివసించే మహోన్నతమైన దేవుడు మనుష్యుల యొక్క హృదయముల యొక్క తలంపులను పరిశీలించి ఎరిగేవాడు.

వారి యొక్క గర్వమైన మాటలు ఎరిగియున్నారు. ప్రభువు ముందుగా నిర్దేశించిన రోజులు అయిన తరువాత, నెబుకద్నెజరుకు బుద్ధి మరల కలిగెను. అతను మహోన్నతునిని స్తోత్రించి, ఎన్నటెన్నటికి జీవించేవానిగా పొగడి మహిమపరచారు (దానియేలు. 4:34).

# సంచలన వార్తలు

**Hello friends, అందరు ఎలా ఉన్నారు? మీ అందరికి యేసు క్రీస్తు యొక్క నామములో ప్రియమైన శుభాకాంక్షలు!**

ఏమండి మీ అందరికి Surprise ఇష్టమే కదా? ఈ క్రొత్త సంవత్సరములో మీ అందరికి ఒక పెద్ద Surprise వేచియున్నది, అది ఏమిటనే కదా చూస్తున్నారు! లేఖనములో మాత్రమే కాదు; మనము జీవించుచున్న ఈ కాలములో మనకు, తోటి మనుష్యులకు దేవుడు చేయుచున్న గ్రహింపలేని, ప్రకృతికి మించిన అద్భుతములను సంచలన వార్తలు అనే శీర్షికలో చూడబోవుచున్నాము.

**ఏమండి Surprise నచ్చిందా? ఈ నెల ఏమేమి చూడాలో దానికి మీరు Readyనా? రండి ఈ నెల సంచలన వార్తలను చూద్దాం.**

ఇశ్రాయేలు దేశములో నజరేతు అనే నగరమునకు ఈశాన్యంలో 7 కిలోమీటర్ దూరములో ఇక్కడ కనాను అనే ఊరు ఉన్నది. ఈ ఊరు మిక్కిలి సమృద్ధి కలిగినది. ఎక్కడ చూసినను కళ్ళను కట్టిపడేసే స్థాయికి అందమైన ద్రాక్ష తోటలు ఉండును. యూద సాంప్రదాయము చొప్పున ఆ ఊరిలో వివాహోత్సము 7 రోజులు నిర్వహించబడును. యేసయ్యకు మిక్కిలి దగ్గరైన బందువు యొక్క వివాహము నిర్వహించబడుచున్నది. ఆ వివాహములో బంధువు, మిత్రులు వచ్చి ఆ నూతన వధువులను దీవించుటకు ఆటలు పాటలు కోలాహలముగా వివాహము జరుగుచున్నప్పుడు, అతిథులకు పంచుచుండిన ద్రాక్ష రసం తగ్గుటకు ప్రారంభించినది. ఇది ఆ పెండ్లి ఇంటివారికి పెద్ద అవమానము కలిగే పరిస్థితి ఏర్పరచినది. ఈ వార్త యేసయ్యకు తెలిసింది. ఆయన తగిన సమయమునందు వట్టి నీటిని మాత్రం మునుపటి రసముకన్నా ఎక్కువ రుచికరమైన రసముగా మార్చి ప్రకృతికి మించిన అద్భుతమును చేశారు.





**Friends, కొంచెం ఆలోచించి చూడండి! ద్రాక్ష రసం తయారు చెయ్యుటకు దాదాపుగా 5 నుండి 6 రోజులు వరకు అవుతుంది. కాని యేసు ఒక క్షణములోనే కేవలం నీటిని మేలైన ద్రాక్షరసముగా మార్చి కొరతను మార్చి, అవమానమును సంతోషముగా మార్చారు.**

**ఇటువంటి అద్భుతమంతా యేసు జీవించిన రోజులలో జరిగియుండవచ్చును అని ఆలోచించే సమయములో, కొయంబత్తూరు నుంచి ఒక సంచలనకరమైన ఒక వార్త నాకు లభించింది.**

మన తమిళనాడులో కొయంబత్తూరు జిల్లాలో క్రీస్తును అంగీకరించిన ఒక బీద దీన కుమార్తె తన తల్లిగారితో నివసించుచుండెను. చాలా కష్టపడి పై చదువును చదివి ముగించెను. ఆమెకు వివాహ వయస్సు వచ్చినది. వీరికి బంధువులు, దేవునిని ఎరుగనివారు. ఈ యవ్వన కుమార్తె, తల్లిగారు ప్రభువు వద్ద ప్రార్థించి మంచి వరుని వెదకినప్పుడు, తగిన ఒక తోడును ప్రభువు చూపించారు వివాహము కొరకైన రోజు కూడ నిర్ణయించబడి, అన్ని పనులు జరుగుచున్నది. కాని వీరి చేతిలో ఎటువంటి ధనము లేదు. వీరి బంధువులు కూడ సహాయము చెయ్యుటకు ముందుకు రాలేదు. కాని ఆ కుమార్తె ఆమె తల్లి పట్టువదలకుండా యేసయ్యాను మాత్రమే ఆనుకొని, వివాహము కొరకైన అన్ని పనులను ఒక నోటులో వ్రాసి ప్రతి రోజు అందులో చేతులుంచి ప్రార్థించుచు వచ్చారు. తమ యొక్క అవసరతలను ఏ ఒక మనుష్యుని వద్ద చెప్పలేదు. వివాహమునకు ఒక వారం ఉందనగా, ఆ తల్లిగారు రోగగ్రస్తురాలయ్యెను. ఈ కుమార్తెకు ఏమి చేసేది



అని తెలియలేదు అయినను యేసయ్యాను మాత్రమే నమ్మారు. జరిగినది ఏమి తెలుసునా?

ఒక రోజు ఆ యవ్వన కుమార్తెను చూచుటకొరకు ఆమె యొక్క ప్రార్థన బృందములో ఉండే స్నేహితులు ఇంటికి వచ్చి, ఆమెకి వివాహ బహుమతి ఇచ్చారు. ఆమె దానిని తెరచి చూచినప్పుడు అందులో బంగారు నగలు ఉండినది. అది మాత్రమే కాదు ఆ కుమార్తె యొక్క వివాహము కొరకైన ఆర్థిక అవసరతలు కూడ అందించబడినది.

ఇందులో ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే; వీరు ఎక్కడ అప్పు తీసుకొనలేదు, ఇంత అవసరతలు ఉన్నది అని ఎవ్వరివద్దను చెప్పుకొనలేదు. దేవుడు కొద్దిమంది మనుష్యుల యొక్క హృదయములను సహాయము చెయ్యునట్లు ప్రేరేపించారు. ఆ కుమార్తె ప్రార్థించినట్లుగానే, ఒక మంచి తండ్రిగా యేసయ్యా ముందు నిలబడి ఆమె యొక్క వివాహమును ముగించారు. రక్షించబడిన బంధువులు దిగ్భ్రాంతికి గురయ్యి ఆశ్చర్యపడ్డారు. యేసయ్యా నిజమైన దేవుడు అని వారు ఎరిగే స్థాయికి దేవుడు పెద్ద అద్భుతమును చేశారు.



**చూశారా? Friends కనాను ఊరిలో ఒక అద్భుతమును చేసిన దేవుడు నేడు ఇటువంటి అనేక అద్భుత సూచనలను చేసి తనను సజీవునిగా నిరూపిస్తూనే ఉన్నారు. నేడు మీరు కూడ ఏదో ఒక అవసరతలో ఉన్నారా? కలతచెందకుడి. మీకు దేవుడు ఇటువంటి అద్భుతములను చెయ్యును. అద్భుతం ఆలస్యమైనను విశ్వాసముతో ఇంకా ప్రార్థించేటప్పుడు తగిన సమయమునందు అద్భుతములను చూచెదము.**

# ప్రార్థించే హస్తముతో

## ఫిబ్రవరి 2025



**1.** గాజా యుద్ధం ప్రారంభమయినప్పటినుంచి సుమారు 45,028 మంది ప్రాణాలు కోల్పోయియున్నారు 1,06,962 మంది గాయపరచబడియున్నారు. ప్రస్తుతం జరిగిన తాకిడిలో 24 గంటల సమయములో 52 మంది ప్రాణాలు కోల్పోయియున్నారు. ఈ పరిస్థితి మార్చబడి అక్కడ యుద్ధం పూర్తిగా ఆపివేయబడుటకు ప్రార్థించుదాం.

**2.** రెండు దేశముల మధ్య జరిగే యుద్ధము ఆపివేయబడునట్లును, ప్రజల యొక్క ఆందోళనను మార్చబడుటకును ప్రార్థించుదాం.

**3.** గాజా మొత్తం ఏర్పడియున్న కరువు మార్చబడుటకును, ఆహారములు ఆటంకములేకుండ దొరుకుటకును ప్రార్థించుదాం.

**4.** ఆహార పదార్థాల యొక్క ధర హెచ్చుదలవలన తపించుచున్న ప్రజలను ప్రభుత్వ దృష్టిలో తీసుకొనివచ్చుటకు ప్రార్థించుదాం.

**5.** క్షిఫణుల తాకిడి వలన మరణించియున్న 79 మంది కుటుంబముల యొక్క ఆదరణ కొరకును, వాయుసేన దాడులు ఆపివేయబడునట్లు ప్రార్థించుదాం.

**6.** ఇంతవరకు 44 వేలకన్నా ఎక్కువ మంది మరణించియున్నట్లుగా నివేదిక తెలియజేయుచున్నది. ఈ యుద్ధము ముగింపుకు వచ్చుటకు ప్రార్థించుదాం.

**7.** రెండు దేశములకు మధ్యలో కొనసాగించే తాకిడిలలో చిక్కుకొని తపించే అమాయక ప్రజల యొక్క భద్రత కొరకు ఆ ప్రజల యొక్క అవసరతలు తీర్చబడునట్లు ప్రార్థించుదాం.

**8.** చదివి ముగించి ఉద్యోగము కొరకు వేచియుండే యవ్వనస్థుల చదువుకు తగిన ఉద్యోగవకాశము ఇచ్చి ఆశీర్వదించబడునట్లు ప్రార్థించుదాం.

**9.** యవ్వనస్థులు దేవునితో గల ఐక్యతలోను సంబంధములో చక్కగాఉండి, పరిచర్య చేయువారిగా లేచుటకు ప్రార్థించుదాం.

**10.** ఎటువంటి పాపములు యవ్వనస్థులను అపవిత్రపరచకుండునట్లు, వారు పరిశుద్ధతను కాపాడుకొనునట్లు ప్రార్థించుదాం.

**11.** పాపములోను శాపములోను చిక్కుకొని తపించే యవ్వనస్థులు వాటినుంచి విడిపించబడునట్లు ప్రార్థించుదాం.

**12.** సంఘములలో సరైన సత్యం, ప్రేమ, ఏకమనస్సు దేవుని ప్రజల మధ్యలో కలుగునట్లు ప్రార్థించుదాం.

**13.** దేవుని సేవకులును, దేవుని ప్రజలకు వ్యతిరేకముగా క్రియ చేసే సమస్త శత్రువు యొక్క క్రియలు నశింపబడునట్లు ప్రార్థించుదాం.

**14.** ప్రభువు పరిశుద్ధునిగా ఉన్నదానివలె, ప్రతి దేవుని సేవకుడు, దేవుని ప్రజలు, ప్రభువునందు తమ్మును పరిశుద్ధపరచుకొని, సిద్ధముతో దేవునిని ఆరాధించునట్లుగా ప్రార్థించుదాం.

**15.** అంత్యకాలములో శరీరులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను అని వాగ్దానము చేసిన దేవుడు, తమ యొక్క అభిషేకమును అంతులేకుండా కుమ్మరించునట్లు ప్రార్థించుదాం.

**16.** ఇష్టముతో అడిగే ప్రతి ఒక్కరి మీద ప్రభువు అగ్ని అభిషేకమును కుమ్మరించునట్లుగా, వరములతోను, ఫలములతోను నింపునట్లును, అంత్యకాల ఉజ్జీవము సంఘములలో కలుగునట్లును ప్రార్థించుదాం.

**17.** ఇండియాలో వ్యాప్తి చెందుచున్న తప్పుడైన ఉపదేశములు నివారించబడునట్లును, ప్రజల మధ్యలో అవగాహన కలుగునట్లు ప్రార్థించుదాం.

**18.** ప్రపంచ స్థాయిలో 8 లక్షల మంది ప్రతి సంవత్సరం ఆత్మహత్య చేసుకొనుచున్నారు. ప్రతి 40 సెకన్లకు ఒకరు ఆత్మ హత్య చేసుకొని మరణములు ఆటంకపరచబడునట్లు ప్రార్థించుదాం.

**19.** విపత్తుల ద్వారా జరిగే మరణములకన్నా ఆత్మహత్యల ద్వారా కలిగే మరణములే ఎక్కువ. ఈ ఆత్మహత్యల ఆత్మ బంధించబడునట్లు ప్రార్థించుదాం.

**20.** కుటుంబములో సమస్య, ప్రేమలో సమస్య, మానసిక ఒత్తిడి, పరీక్షలో ఓటమి వంటి కారణములను చూపించి ఆత్మహత్యను చేసుకొనుటకు ప్రేరేపించే ఆత్మలు బంధించబడునట్లు ప్రార్థించుదాం.

**21.** ఆత్మహత్య తలంపులను తీసుకొనివచ్చే సాతాను క్రియలు నశించబడునట్లు, అందరు దేవుని యొక్క ప్రేమను ఎరుగునట్లు ప్రార్థించుదాం.

**22.** ఇండియాలో సుమారు 35 లక్షల మంది ప్రజలు వస్త్రదుఖాణాలలో ఉద్యోగము చెయ్యుచున్నారు. ఇందులో 80% మంది 21 వయస్సు మొదలు కొని 25 వయస్సు స్త్రీలు. వీరి యొక్క భద్రత కొరకు ప్రార్థించుదాం.

**23.** అన్ని వృత్తులలో జీవనాధారం హెచ్చించబడునట్లు ప్రార్థించుదాం.


**24.** ఇండియాలో గల పెద్ద పరిశ్రమలలోను చిన్న అంగడివరకు గల అన్ని పరిశ్రమల ద్వారా ఇండియా యొక్క ఆర్థికవ్యవస్థ అభివృద్ధి చెందునట్లు ప్రార్థించుదాం.

**25.** దేశములలో వ్యర్థముగా రక్తం చిందింపజేసిన మనుష్యుల ప్రాణములు వ్యర్థముగా నశించునట్లు తలంచే మోసకరమైన శత్రువు యొక్క క్రియలు ప్రణాళికలు నిర్మూలము చేయబడునట్లు ప్రార్థించుదాం..

**26.** యుద్ధములు, విపత్తులు, ప్రకృతి వైపరీత్యముల ద్వారా ప్రజల యొక్క రక్తం భూమి మీద చిందించబడకుండునట్లు ప్రభువు యొక్క హస్తములో అప్పగించుకొని ప్రార్థించుదాం.

**27.** వార్షిక పరీక్షవ్రాయ బోవు విద్యార్థినీ, విద్యార్థులకు దేవుడు మంచి జ్ఞానం అనుగ్రహించుటకును, చదివే పాటములు మనస్సులో లోతుగా నాటుకొనునట్లును ప్రార్థించుదాం.

**28.** పరీక్ష రోజులలో ఎటువంటి వ్యాధి పిల్లలను తాకకుండునట్లు దేవుడు కాపాడుకొనునట్లు ప్రార్థించుదాం.



# మరలా చిగురించిన అంజూరపు చెట్టు



ప్రియమైన స్నేహితులకు యేసు క్రీస్తు యొక్క నామములో శుభములు! అంజూరపు చెట్టులో ఒక ఉపమానము నేర్చుకొనండి అని లేఖనములో చెప్పబడియున్నది. అంజూరపు చెట్టు అని లేఖనము ఎన్ని ఉపమానములను చూపించుచున్నది, దాని ద్వారా మొత్తం ప్రపంచమునకు లేఖనం వెళ్ళును అనే సందేశము ఏమి అనేది మనము స్పష్టముగా ఈ భాగములో చూడబోవుచున్నాము.

**అంజూరపు చెట్టును చూచి ఒక ఉపమానము నేర్చుకొనుడి. అంజూరపుకొమ్మ లేతదై చిగురించునప్పుడు వసంత కాలము యింక సమీపముగా ఉన్నదని మీకు తెలియును. ఆ ప్రకారమే మీరీ సంగతులన్నియు జరుగుట చూచునప్పుడు ఆయన సమీపముననే, ద్వారముదగ్గరనే యున్నాడని తెలిసికొనుడి. (మత్తయి. 24:32,33).**

స్నేహితుల్లారా, లేఖనములో అంజూరపు చెట్టులో నిజముగా నేర్చుకొనండి అని చెప్పబడినవాటిలో అంజూరపు చెట్టు ఇశ్రాయేలు దేశమునకు ఉపమానముగా చెప్పబడియున్నది.



ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ఆజ్ఞ ఇచ్చునదేమనగా వారికి మేలు కలుగవలెనని ఈ స్థలము నుండి నేను కల్దీయుల దేశమునకు చెరగా పంపు యూదులను, ఒకడు ఈ మంచి అంజూరపు పండ్లను లక్ష్యపెట్టునట్లు లక్ష్యపెట్టుచున్నాను (యిర్మీయా. **24:5**). ఈ వాక్యము చొప్పున యూదులు అంజూరపు పండ్లు అంటే ఇశ్రాయేలు దేశము అంజురపు చెట్టు అని సాదృశ్యం.

## (అంజూరపు చెట్టుకు) ఇశ్రాయేలు దేశమునకు దేవుడు అనుగ్రహించే ప్రాముఖ్యాత ఏమి?



- మన హస్తములో ఉండే లేఖన పుస్తకం ఇశ్రాయేలీయుల కొరకు ఇవ్వబడినది. (మోషే కాలములో పది ఆజ్ఞలను న్యాయప్రమాణములు ఇవ్వబడినది. అదే లేఖన పుస్తకముగా మన హస్తములో కలదు)
- లేఖన పుస్తకములో; ఇశ్రాయేలు యొక్క జీవిత చరిత్ర, వారి యొక్క యుద్ధములు, వారియొక్క నష్టములు, వారియొక్క జయములు, వారికి దేవుడు జీవించుటకు నేర్పించిన మార్గదర్శకములు, నాగరికతలు మొత్తం పొందుపరచబడియున్నది. మొత్తము పరిశుద్ధ గ్రంథములో 90%కన్నా ఎక్కువైన ఇశ్రాయేలీయులను గురించి చెప్పబడియున్నది. ఇశ్రాయేలు దేశం అనగా అంజూరపు చెట్టు ఎంత ప్రాముఖ్యాతను సంతరించుకున్నది అని ఇప్పుడు మీకు అర్థమయియుండవచ్చును.



◂ అంతేగాక, పితరులైన, 'అబ్రాహాము', 'ఇస్సాకు', 'యాకోబు' వంటి దేవుని మనుష్యులకు వాగ్దనము చెయ్యబడి, వారి యొక్క సంతతికి స్వాస్థ్యముగా ఇవ్వబడిన దేశము. అంతేగాక, ఈ దేశం ప్రపంచ దృష్టియందు, దాని ముగింపునకు సంకేతముగా ఉన్నది.

◂ ప్రభువైన యేసు క్రీస్తు లోక రక్షకునిగా అవతరించి, మానవజాతి యొక్క పాపములకొరకు మరణించి, సమాధి చెయ్యబడి, మూడవ రోజు పునరుత్థానుడైన తరువాత, పరిశుద్ధాత్ముడు కుమ్మరించబడిన వెంటనే, దేవుని రాజ్యము యొక్క సువార్త ప్రపంచమంతటా తీసుకొని వెళ్లబడుతుంది ఈ దేశమునుంచే.

తెలుసుకోనండి

◂ తనకు స్వకీయధనముగా ఇశ్రాయేలును ఏర్పరచుకొనెను. (కీర్తనలు. 135:4)

◂ మీరు నన్ను ఏర్పరచుకొనలేదు;... నేను మిమ్మును ఏర్పరచుకొని నియమించితిని (యోహాను 15:16)

ఈ వాక్యముల ప్రకారం ఇశ్రాయేలును తన స్వకీయ జనముగా దేవుడు ఎన్నుకొనెను. కాబట్టి ఇశ్రాయేలీయులు దేవుని ద్వారా ఎన్నుకొనబడినవారు.



కాబట్టి విశ్వాస సంబంధులే అబ్రాహాము కుమారులని మీరు తెలిసికొనుడి. (గలతీ. 3:7)
స్నేహితుల్లారా! దేవుని విశ్వసించే మనము అబ్రాహాము యొక్క సంతతి! మీరు దేవుని ద్వారా ఎన్నుకొనబడినవారు. మీరు దేవునికి ప్రత్యేకమైనవారు. మీరు ప్రభువు యొక్క స్వకీయ జనము.

ఇశ్రాయేలీయులు దేవుని ద్వారా ఎన్నుకొనబడినవారు.
ఇశ్రాయేలు ప్రభువు యొక్క దేశం.
ఇశ్రాయేలు వాగ్దాన దేశం.
ఇశ్రాయేలు పాలు తేనే ప్రవహించే దేశం.
ఇశ్రాయేలు మన రక్షకుడైన యేసయ్య యొక్క దేశం.




అంజూరపు చెట్టు అనగా ఇశ్రాయేలు దేశం ప్రపంచము యొక్క గడియారం అని చెప్పబడుచున్నది. ఆ ఇశ్రాయేలు దేశం ఎలా ఏర్పడినది, ఎలా నశించబడినది, ఎలా మరలా ఏర్పడినది, ఇక రాబోవు రోజులలో జరుగబోయేది ఏమి? దీనిని గురించిన సమాచారములను రాబోవు రోజులలో మనము చూడబోవుచున్నాము.

# నేను ఒక ప్రార్థన వీరుడిని!!




క్రీస్తు యేసునందు మిక్కిలి ప్రియమైన తమ్ముడు, చెల్లెమ్మ...
మీ అందరికి రక్షకుడు యేసు క్రీస్తు యొక్క పేరులో క్రొత్త సంవత్సర శుభాకాంక్షలు. గడచిన సంవత్సరం మొత్తము మనలను కాపాడి, పరామర్శించి, ధరింపజేసి, ఆదుకొని, ఎత్తుకొని, మోసుకొని, తప్పించి ఇంకొక క్రొత్త సంవత్సరమును చూచునట్లు చేసిన దేవాది దేవుడిని మనసారా స్తుతించుచున్నాను. ఈ సంవత్సరం పలు రకాలైన ప్రార్థనలను గురించి ఈ పుస్తకములో మనము ధ్యానించి, దానిని మనము జీవితములో అచరించుటకు ప్రయత్నించబోవుచున్నాము.

## విజ్ఞాపన ప్రార్థన



నెహెమ్యా 1:4,6 వాక్యములలో విజ్ఞాపన అనే ఒక మాటను ఉపయోగించబడియుండుటను చూడవచ్చును. విజ్ఞాపన అను మాటకు, Intercession అనే ఆంగ్ల మాట ఉపయోగించబడియున్నది. Intercession అనే దానికి హెబ్రీ భాషలో Paga అని అర్థం. Paga అంటే, విజ్ఞాపనతో మాట్లాడుట. అనగా ఇతరుల తరపున ఇంకొకరితో బ్రతిమలాడి వేడుకొనునట్లు చెయ్యుట.

ఈ నెహెమ్యా పుస్తకం 14 ప్రార్థనలను కలిగిన ఒక అందమైన పుస్తకం. నెహెమ్యా 1:4లో "ఈ మాటలు వినినప్పుడు నేను కూర్చుండి యేడ్చి, కొన్ని దినములు దుఃఖముతో ఉపవాసముండి, ఆకాశమందలి దేవుని యెదుట విజ్ఞాపనచేసితిని" అని నెహెమ్యా యొక్క అనుభవము వ్రాయబడియున్నది.



నెహెమ్యా, పారశీకదేశపు రాజైనటువంటి అర్తహషస్తకు ద్రాక్ష రసము పోసి ఇచ్చే (Cup bearer) ఉద్యోగము చేయుచుండిన అంతఃపురపు ఉద్యోగి. ప్రభుత్వ ఉద్యోగము. అది కూడ రాజుకు దగ్గరగా ఉండే ఒక అదృష్టం. తనకు లభించిన ఉద్యోగమును చూసుకుంటూ, సంతోషంగా ఉండకుండా, సుమారు 4 నెలలు విజ్ఞాపన చెయ్యవలసిన ఆవశ్యకత ఏమి? నెహెమ్యా దేనికొరకు విజ్ఞాపన చేశాడు.

బబులోను మరియు పారశీయుల యొక్క చెరనుంచి విడిపించబడి, తాము స్వంతదేశమైన యూదయకు తిరిగి వెళ్ళిన, తన యొక్క దేశపు ప్రజలు మిక్కిలి వేదనలో ఉంటున్నట్లు, యెరూషలేము యొక్క ప్రాకారం కూల్చబడియుండుట, దాని వాకిండ్లు అగ్నిచేత కాల్చబడియుండుట తాను సహోదరుల ద్వారా తెలుసుకొన్నప్పుడు నెహెమ్యా, తన ప్రజలకొరకు, తన దేశముకొరకు పరలోకపు దేవునివద్ద విజ్ఞాపనచేశాడు.

ప్రాకారం (ప్రహరిగోడ) ఒక దేశమునకు ఎంత ముఖ్యమైనది? ప్రాకారములు శత్రువులు దేశమునకు ప్రవేశించకుండా వారిని నియంత్రించుట, అది కూల్చబడి, దాని వాకిండ్లు కాల్చబడినట్లయితే ఆ దేశము, అందులో జీవించే ప్రజలు ఎలా భద్రతగా ఉండుటకు సాధ్యపడుతుంది. ఇటువంటి ఒక పరిస్థితిలోనే, నెహెమ్యా తన ప్రజల కొరకు, తన దేశముకొరకు పరలోక దేవునివద్ద విజ్ఞాపనచేసి, ఆ ఇబ్బందినుంచి తన దేశమును, తన ప్రజలను కాపాడుచున్నట్లుగా ఈ లేఖన భాగము చెప్పుచున్నది.

ఇంగ్లండు యొక్క వేల్స్ దేశములో, మధ్యపానం పాపం వ్యాప్తిచెందుటకు ప్రారంభించబడినది. నాట్యశాలలు పెరిగింది, ప్రజలు త్రాగితందనాలాడి, దుర్మార్గముగా జీవించుటకు ప్రారంభించారు. ఈ పరిస్థితిలో ఇవాన్ జాన్ రాబర్ట్స్ అనే 15 వయస్సు గల యవ్వనస్థుడు. పరిశుద్ధత అనబడే ప్రాకారం కూల్చబడి, రక్షణ అనబడే తలుపులు కాల్చబడి, పాపముచేత నిండియుండిన, తన దేశము యొక్క పరిస్థితిని చూశారు. దేశమును గురించిన భారం ఆయనను అణచివేసింది. ఇతడు బొగ్గు సొరంగములో ఉద్యోగము చేయుచుండిన యవ్వనస్థుడు, తన ఉద్యోగమును ముగించి, రాత్రి 12 గంటలకు మోకరిళ్ళినవిధంగా, వేకువజామున 4గంటల వరకు, నా దేశమును విడిపించుము, నా దేశమును పరిశుద్ధపరచుము, నా ప్రజలను రక్షించుము, ఉజ్జీవమును నా దేశమునకు పంపుము అని సుమారు 11 సంవత్సరములు తన దేశముకొరకు, తన ప్రజల యొక్క పాపముకొరకు దీక్షతో బ్రతిమలాడి ప్రార్థించారు. ప్రభువు ఈ యవ్వనస్థుని యొక్క ప్రార్థనను విని ప్రజలలో పాప తలంపును ఆజ్ఞాపించారు. ప్రజలు పాపమును గ్రహించి, బోర్లపడి, కన్నీరు వదిలి ఏడ్చారు. నాట్యశాలలలో దేవునిని మ్రొక్కుకొని అప్పగించుకున్నారు. మధ్యపానము నిషేదించబడినది, వ్యభిచార శాలలు, నాట్య క్లబ్బులు, సినిమా హాళ్ళు మూసివేయబడినది. యవ్వనస్థులు మధ్యపాన సీసాలను పగళగొట్టారు. దేశము మారురూపము పొందుకొనినది.



ప్రియమైన యవ్వన పిల్లలారా! నేను కూడ భక్తుడైన నెహెమ్యావలె, ఇవాన్ రాబర్ట్ వలె మన దేశముకొరకును, మన ప్రజలకొరకును విజ్ఞాపనచేయుటకు ఒక ఇక్కట్టైన పరిస్థితిలో మనము. 144 కోట్ల మంది కలిగిన మన ఇండియా దేశములో, సుమారు 42 కోట్ల మంది యవ్వనస్థులు కలరు. ఒక దేశము యొక్క భవిష్యత్తు, అభివృద్ధి యవ్వనస్థుల చేతిలోనే ఉన్నది; కాని మన దేశమునకు ప్రాకారమువలె ఉండి కాపాడవలసిన యవ్వనస్థులు చెడు అలవాట్లకు బానిసయైయున్నారు. దురలవాట్లు, చక్కని ఆహారపు అలవాట్లు లేకుండుట, టీ, కాఫీ త్రాగుట వలే మధ్యపానమును ఉపయోగించుట, మత్తు కళాచారం, ప్రేమ మత్తు, మొబైల్ ఫోనులో ఎప్పుడు మునిగియుండుట, అశ్లీల వస్త్రధారణ, విలాసవంతం అని యవ్వన సమాజం మగ, ఆడ అని బేధములు లేకుండా పాపములో నశించుచున్నది. యవ్వన సమాజం ఒక వైపు ఉంటే యవ్వనస్థులకు మార్గదర్శకంగా జీవించవలసిన పెద్దలు కూడ యవ్వనస్థులతో పోటీపడి చెడు మార్గములలో ముందుకు వెళ్ళుటను చూడగలుచున్నాము. ప్రాకారము లేక పాడైన పురము ఎంతో తన మనస్సును అణచుకొనలేనివాడును అంతే. (సామెతలు 25:28) అని లేఖనము చెప్పుచున్నది. ఇటువంటి వారికొరకు పరలోక దేవుని వద్ద విజ్ఞాపన చేసి నెహెమ్యా మరియు ఇతని వలె భారం కలిగిన, యవ్వనస్థులు అవసరమైన కాలమిది.

యవ్వన సమాజమా, మేల్కొను...! ఒక నెహెమ్యా విజ్ఞాపన చేశారు; ప్రాకారము నిర్మించబడినది. ఒక ఇవాన్ జాన్ రాబర్ట్స్ బ్రతిమలాడాడు; దేశము పరిశుద్ధమైనది. యవ్వన తమ్ముడా, చెల్లి... నేడు దేశము కొరకు విజ్ఞాపన చెయ్యుటకు, ఒక నెహెమ్యాగ, ఇవాన్ రాబర్ట్స్ గా లేచుటకు నిన్ను అప్పగించుకొనెదవా?

# వార్తలు !

## దేశము మొత్తము 43 లక్షల చెక్ మోసాలు జరిగిన పరిస్థితి..!



దేశము మొత్తముగా గల పలురకాలైన న్యాయస్థానము 43 లక్షల చెక్-బౌన్స్ దావాలు పెండింగ్ ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలియజేసియున్నది.

గడచిన సంవత్సరం డిసెంబరు 18-వ తేదీ పరిస్థితి చొప్పున దేశము దిగజారిన పరిస్థితిలో పలురకాలైన న్యాయస్థానములలో 43 లక్షల చెక్-బౌన్స్ కేసులు పెండింగులో ఉన్నది. ఇందులో, 6,4 లక్షల కేసులతో రాజస్థాన్ రాష్ట్రం ప్రథమ స్థానములో కలదు. దీని తరువాత మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశం, పశ్చిమ బెంగాళ్ వంటి రాష్ట్రములు ఉన్నవి.

ఇండియా మొత్తములో గల న్యాయస్థానములలో ఎక్కువ మొత్తములో కేసులు పెండింగు ఉండుటకు ట్రాఫిక్ చలానులు మరియు చెక్-బౌన్సుల కేసులు ముఖ్యమైన కారణముగా ఉన్నది. ఇందువలన, ట్రాపిక్ చలానులు కేసులు పెద్ద కోర్టుల ద్వారా న్యాయమును చూసే పరిస్థితిని ప్రభుత్వము ప్రారంభించియున్నది. అయినను, చెక్-బౌన్స్ కేసులు సాధారణంగా న్యాయస్థానములో ఉండే సాక్ష్యములలో నమోదు మరియు సంబంధించిన ఆధారాల అధారముగా చేసుకొని పరిష్కరించబడుచున్నది.

విచారణ పర్యవేక్షణలో లోపము, మాటిమాటికి కేసులు వాయిదాలు వేయడం, నిర్దేశ కాలము నిర్ణయించబడకుండుట వంటి వాటి కారణము చేత చెక్-బౌన్స్ కేసులలో పరిష్కారమును పొందుకొనుటకు మిక్కిలి ఆలస్యము కలుగుచున్నది.

ఇవి తప్ప, ప్రత్యేక లోక్ అదాలత్, తగినంత న్యాయస్థాన ఉద్యోగులు లేకుండుట మరియు సంబంధించిన నిజమైన చిక్కులైన తీర్చేటువంటి న్యాయస్థానములలో ఎక్కువ స్తబ్దుగా ఉన్నాయి.

- హిందూ తమిళ్ దిశ, 29 డిసెంబరు.

## 2025వ సంవత్సరములో ఆర్థికవ్యవస్థ మెరుగుపడును; రిజర్వ్ బ్యాంక్ నివేదిక

రిజర్వ్ బ్యాంకు యొక్క క్రొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా నిధి ప్రస్తుత పరిస్థితిని గురించి నిన్న విడుదల మాట్లాడినప్పుడు, "వ్యాపార సంస్థవారు తమ యొక్క వ్యాపారములో అభివృద్ధి మీద నమ్మకము కలిగియుండుట వలన, ఎక్కువ వినియోగ దారులను కలిగియున్నందువలన 2025వ సంవత్సరములో ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందును అని ఎదురుచూడబడుచున్నది.

ప్రపంచ స్థాయిలో నిలకడలేని పరిస్థితి కారణముగా 2024-25వ ఆర్థిక సంవత్సరములో మొదటి సగములో ఇండియా ఆర్థిక అభివృద్ధి వేగం మందంగా ఉండినను,

20వ భాగములో అది వేగము పుంజుకొనును అన్నారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సర మొత్తము దేశము ఉత్పత్తి అభివృద్ధి 6.6 శాతముగా ఉండును అని అంచనావేయబడియున్నది.

ఇంకా, గడచిన 12 సంవత్సరములలో లేని స్థాయికి బ్యాంకులలో రానిబాకీలు 2.6 శాతముగా రిజర్వ్ బ్యాంకు నివేదికలో తెలియజేయబడియున్నది.

- దినగరన్, డిసెంబరు 31